GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 17-07-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# మొద్దు నిద్రలో ఇంటర్ బోర్డు యంత్రాంగం..!




- పర్మిషన్ లేని కాలేజీపై చర్యలకు ఇంటర్ బోర్డు అధికారులు వెనుకాడడంలో ఆంతర్యమేమిటో?
- ఇంత జరుగుతున్న జిల్లా ఇంటర్ బోర్డ్ అధికారి ఏమి చేస్తున్నట్టు? చోద్యం చూస్తున్నారా??
- కాలేజీ నిర్వహిస్తున్న బిల్డింగ్ కు మున్సిపల్ అనుమతి నిల్... ఫైర్ సేఫ్టీ నిబంధనలను పట్టని ది నానో కాలేజీ యాజమాన్యం


2లో

ఇంటర్మీడియట్ బోర్డ్ నుంచి ఎటువంటి గుర్తింపు లేకుండానే విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ, బడంగ్పేట్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని నాదర్గుల్ కేంద్రంగా ది నానో జూనియర్ కాలేజ్ ను నిర్వహిస్తూ, ఫీజుల రూపంలో నిర్వాహకులు లక్షల రూపాయలు దండుకుంటున్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ' ది నానో ' జూనియర్ కాలేజీ యాజమాన్యం చెలగాటమాడుతోందని తెలిసి కూడా,ఇంటర్మీడియట్ బోర్డ్ యంత్రాంగం మొద్దు నిద్ర వీడకపోవడం విడ్డూరంగా ఉంది. గుర్తింపు లేని ఇంటర్మీడియట్ కాలేజీ పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యా చట్టం చెబుతున్నప్పటికీ, అమలు చేయడానికి రంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి, బోర్డు యంత్రాంగం వెనుకంజ వేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.



# యాదాద్రి టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ డైరెక్టర్ ఈశ్వరమ్మ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్

**సంస్థాన్ నారాయణపురం, జూలై 16(క్రైమ్ మిర్రర్):** టీవల కాంగ్రెస్ యువజన నాయకుడు జక్కిడి శివచరణ్ రెడ్డి చేసిన అసభ్య, అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో ఆమెతో మాట్లాడి సంఘటనపై వివరాలు తెలుసుకున్నాను. ఈ సందర్భంగా స్పష్టంగా చెప్పదలుచుకున్నది ఏమిటంటే... బీసీలకు పదవులు ఇచ్చినట్టే ఇచ్చి, ఆ పదవుల గౌరవాన్ని కాపాడకుండా అవమానించే ధోరణి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో స్పష్టంగా కనిపిస్తోంది. బీసీ మహిళా నాయకురాలిపై ఇలాంటి దూషణలు జరగడం అంటే, కాంగ్రెస్‌లో బీసీలకు, మహిళలకు ఎంత తక్కువ విలువ ఉందో మరోసారి బయటపడింది. రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు సహజమే. అయితే వ్యక్తిగత దూషణలు, మహిళలను కించపరిచే వ్యాఖ్యలు, ముఖ్యంగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఒక బీసీ మహిళా నాయకురాలిని లక్ష్యంగా చేసుకుని మాట్లాడటం అత్యంత హేయమైన చర్య. గౌరవం లేకుండా అవమానించే ఈ సంస్కృతిని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా తీవ్రంగా ఖండిస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ మహిళా లోకానికి, బీసీ సమాజానికి బహిరంగ క్షమాపణ



చెప్పాలి. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా, పదవులను కేవలం అలంకారంగా చూసే కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉంది. బీసీల రాజ్యాధికారం, సమాజ గౌరవం, మహిళల భద్రత---ఈ మూడు అంశాల్లో నిజమైన నిబద్ధతతో నిలబడేది భారతీయ జనతా పార్టీ మాత్రమే. బీసీలకు రాజకీయ శక్తి, సముచిత ప్రాతినిధ్యం, రాజ్యాధికారం సాధ్యమయ్యేది బీజేపీతోనే. మహిళల గౌరవం -- బీసీల ఆత్మగౌరవం విషయంలో భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది.

# 'సర్' ప్రక్రియలో జాప్యం తగదు

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** ప్రతి ఒక్కరూ ఓటు హక్కును భద్రంగా ఉంచుకోవాలంటే ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ నమోదులో(సర్)జాప్యం తగదని తహసిల్దార్ రాజేందర్ రెడ్డి సూచించారు. గురువారం మండల పరిధిలోని ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని తహసీల్దార్ పరిశీలించారు. బూత్ స్థాయిలో జరుగుతున్న ఫారాల పరిశీలన, నమోదు ప్రక్రియ, బీఎల్ఓల పనితీరును ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు వివరాలను నిబంధనలకు అనుగుణంగా ఖచ్చితంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు.ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అధికారులు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దండే రామచంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ



నాయకులు రావుల పెంటయ్య,వార్డు సభ్యుడు జింకల యాదయ్య,నాయకులు ఎల్లనమోని శ్రీహరి, బీఎల్ఓలు విజయలక్ష్మి,గంటేల జంగయ్య,కుమ్మరి శ్రీనివాసులు తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-వ్యక్తిగత సమాచారాలను ఇతరులతో పంచుకోవద్దు....**

**-చదువుపై దృష్టి సారించి లక్ష్యాలను చేరుకోవాలి...**

**-నారాయణపురం ఎస్ఐ సీతా పాండు**

**సంస్థాన్ నారాయణపురం, జూలై 16(క్రైమ్ మిర్రర్):** విద్యార్థులు చదువు పై దృష్టి సారించి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని నారాయణపురం ఎస్ఐ సీతా పాండు అన్నారు. గురువారం నారాయణపురం కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు నారాయణపురం స్టేషన్ హౌస్ ఆఫీసర్ సీతా పాండు ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో షీ టీమ్ సేవలు, మహిళల భద్రత, బాలికల రక్షణ, పోలీస్ శాఖ ప్రజలకు మరియు విద్యార్థులకు అందిస్తున్న భద్రతా చర్యల గురించి ఎస్ఐ సీతా పాండు వివరించారు. ముఖ్యంగా మహిళలు, బాలికలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులను లేదా షీ టీమ్‌ను సంప్రదించాలని సూచించారు. అలాగే బాలల హక్కులు, బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన, సామాజిక నష్టాలు, విద్య యొక్క ప్రాముఖ్యత, బాల్యాన్ని సురక్షితంగా గడపాల్సిన అవసరం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్ వినియోగంలో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. అపరిచితులతో సోషల్ మీడియా ద్వారా పరిచయాలు పెంచుకోవడం, వ్యక్తిగత వివరాలు, ఫోటోలు, వీడియోలు ఇతరులతో పంచుకోవడం వల్ల ఎదురయ్యే ప్రమాదాలను వివరించారు. బాలికల ఫోటోలను అనుమతి లేకుండా సోషల్



మీడియాలో పోస్ట్ చేయడం, మార్ఫింగ్ చేయడం, నకిలీ అకౌంట్లు సృష్టించడం వంటి సైబర్ నేరాల గురించి తెలియజేసి, ఇలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి వివరాలను గోప్యముగా ఉంచుతామని సూచించారు. అదేవిధంగా, అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ అందిస్తున్న సేవలు, ఫిర్యాదు చేసే విధానం, చట్టపరమైన రక్షణ గురించి కూడా వివరించారు. విద్యార్థులు బాధ్యతాయుతంగా మొబైల్ ఫోన్లు వినియోగించాలని, తెలియని లింకులను ఓపెన్ చేయకూడదని, ఓటీపీలు, పాస్‌వర్డ్లు ఎవరికీ చెప్పకూడదని సూచించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల్గొని, తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో భద్రతపై చైతన్యాన్ని పెంపొందించి, సమాజంలో బాధ్యతాయుత ఎదగడానికి దోహదపడతాయని ఎస్సై అభిప్రాయపడ్డారు

# మొద్దు నిద్రలో ఇంటర్మీడియట్ బోర్డు యంత్రాంగం

**(క్రైమ్ మిర్రర్ నిఘా ప్రతినిధి):** తెలంగాణ విద్యా చట్టం 1982 ప్రకారం గుర్తింపు లేకుండా ఇంటర్మీడియట్ కాలేజీలను నిర్వహించే యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించవచ్చు. అలాగే కాలేజీలను మూసి వేసే అధికారం జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారికి ఉన్నప్పటికీ, అలసత్వం వహించడం వెనుక ఆంతర్యం ఏమిటన్నది ఇట్టే ఎవరికైనా అర్థమవుతోంది. కాలేజీ యాజమాన్యంతో ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు లాలూచీపడి వందలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును తాకట్టు పెట్టడం పట్ల విద్యార్థి సంఘాల నేతలు మండిపడుతున్నారు. ది నానో కాలేజీ నిర్వహిస్తున్న బిల్డింగ్ కు ఎటువంటి మునిసిపల్ అనుమతులు లేకపోయినప్పటికీ, ఇప్పటివరకు బడంగ్పేట్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య కనీసం నోటీసులను కూడా జారీ చేయకపోవడం హాస్యాస్పదంగా ఉంది. మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ భవనాన్ని కూల్చివేసే అధికారం జిహెచ్ఎంసి అధికారులకు ఉన్నప్పటికీ, తమ అధికారాన్ని ఎందుకు ఉపయోగించడం లేదన్న ప్రశ్న తలెత్తుతోంది. ఇక అగ్నిమాపక శాఖ నుంచి ఎటువంటి నిరభ్యంతర పత్రం( ఎన్ ఓ సి )ని పొందకుండానే నిర్వహించే విద్య, వ్యాపార సంస్థల యాజమాన్యాలపై నాన్ బెయిలబుల్ కేసులను నమోదు చేసే అధికారం ఉంది. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులను తప్పుడు ప్రకటనలతో బురిడీ కొట్టించి, ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా గుర్తింపు లేకుండానే కాలేజీ నిర్వహిస్తున్న యాజమాన్యంపై పోలీసులు సైతం కేసు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయి. ది నానో కాలేజీ యాజమాన్యం నిబంధనలన్నింటినీ ఉల్లంఘించి కాలేజీ నిర్వహిస్తున్నప్పటికీ, ఏ ఒక్క శాఖ కూడా స్పందించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. 400 మంది విద్యార్థుల జీవితాలను ప్రశ్నార్థకంగా మార్చిన ది నానో కాలేజీ యాజమాన్యంపై తక్షణమే ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా అధికారి స్పందించి సీజ్ చేయాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘించి అక్రమ భవనాన్ని నిర్మించిన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ను కోరుతున్నారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు ఉల్లంఘించి విద్యార్థుల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్న ది నానో కాలేజీ యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు.





## అభివృద్ధి పనులు ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని డివిజన్ మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని బ్యాంకు కాలనీలో 22 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన పేదలందరికీ లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు కాలనీ అసోసియేషన్ సభ్యులు తులసీదాస్, ఈశ్వర్, వాసుదేవరావు, యాదగిరి మూర్తి, భార్గవి, సూర్య, సురేష్, బాబు ప్రవీణ్ సిద్ధూ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు కిషోర్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2 లక్షల ఎల్ఓసీ చెక్కు అందజేత

**క్రైమ్ మిర్రర్,ఎల్‌బీనగర్, జూలై 16:** గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని తిరుమలనగర్‌కు చెందిన మంజుల వెన్నుముక సంబంధిత ఆరోగ్య సమస్యతో బాధపడుతుండగా, ఆమె కుటుంబ సభ్యులు ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని ఆశ్రయించారు. స్పందించిన ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా చికిత్సకు అవసరమైన ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేయించారు. దీంతో రూ. 2 లక్షల విలువైన ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరుకాగా, ఆ చెక్కును బాధితురాలి సోదరుడు రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడం తనకు ఎంతో సంతృప్తినిస్తుందని అన్నారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో అనేక మంది నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచే అవకాశం లభించిందని పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ అక్క చికిత్స కోసం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సాయం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయాన్ని జీవితాంతం మరువలేమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్, యాదశంకర్, ముద్ద కళ్యాణ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యతలో రాజీ పడొద్దు.. నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- ప్రతి వారం పనుల్లో స్పష్టమైన పురోగతి కనిపించేలా చర్యలు తీసుకోవాలి
- క్షేత్రస్థాయిలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి :** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ విద్యార్థులకు ఆధునిక, నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రతిష్ఠాత్మక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ గురువారం ఉప్పునుంతల మండలంలోని రాయిచేడ్ గ్రామంలో క్షేత్రస్థాయిలో, నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, ప్రస్తుత దశ, ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. నిర్మాణ స్థలానికి చేరుకున్న కలెక్టర్, పనులు జరుగుతున్న ప్రాంతాన్ని పూర్తిగా పరిశీలించి అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఆమోదించిన డిజైన్, మ్యాప్, సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగానే పనులు కొనసాగాలని స్పష్టం చేశారు. అనుమతులు పొందిన నమూనాలో ఎలాంటి మార్పులు చేయకుండా, నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం కొనసాగుతున్న బేస్‌మెంట్ పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించిన, పనుల వేగాన్ని మరింత పెంచాలని సూచించారు. నిర్మాణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన యంత్రాలు, నిర్మాణ సామగ్రి, కార్మికులను సమకూర్చి పనులను వేగవంతం కొనసాగించాలని, ప్రతి వారం పనుల పురోగతి స్పష్టంగా కనిపించేలా లక్ష్యాలను నిర్దేశించుకుని అమలు చేయాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, భవనం ఎంతో కాలం పాటు విద్యార్థులకు ఉపయోగపడేలా ప్రతి దశలో ఇంజినీరింగ్ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, నాణ్యతలో ఏమాత్రం రాజీ పడవద్దని హెచ్చరించారు. నిర్మాణానికి వినియోగించే సిమెంట్, స్టీల్, కాంక్రీట్ తదితర సామగ్రి నాణ్యతను నిరంతరం పరీక్షిస్తూ పనులు కొనసాగించాలని నిర్మాణ ప్రాంగణంలో భద్రతా చర్యలను కూడా కచ్చితంగా అమలు చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించిన కలెక్టర్, ప్రతి దశ



పూర్తయిన వెంటనే నాణ్యతా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. నిర్మాణంలో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. అచ్చంపేట నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడంలో ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కీలకంగా మారుతుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు ఆధునిక తరగతి గదులు, వసతి గృహాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు, డైనింగ్ హాల్ తదితర సౌకర్యాలతో కూడిన సమగ్ర విద్యా వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించాలనే లక్ష్యంతోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాలను చేపట్టిందన్నారు. నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల పురోగతిపై నిరంతరం సమీక్షలు నిర్వహిస్తామని, అలసత్వం లేదా నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై బాధ్యత నిర్ధారించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో వేగం, నాణ్యత రెండూ సమానంగా ఉండాలని, ప్రజాధనం వృథా కాకుండా ప్రతి రూపాయి ఫలితమిచ్చేలా అధికారులు పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట ఈడబ్ల్యూఐడిసి ఈఈ , అచ్చంపేట ఆర్డిఓ యాదగిరి, ఇంజనీరింగ్ అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు

# రాయిచేడ్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హెమంత కేశవ్ పాటిల్





**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల పరిధిలోని రాయిచేడ్ గ్రామంలో మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ గురువారం పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న ఇంటిని సందర్శించి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న సహాయం, నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు, నిధుల వినియోగం తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులోగా లబ్ధిదారులకు అందజేయాలన్నారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకుని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని స్పష్టం చేసిన కలెక్టర్, పునాది నుంచి పైకప్పు వరకు ప్రతి దశలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, నిర్మాణ సామగ్రి నాణ్యంగా ఉండేలా చూడడంతో పాటు పనులు నిరంతరాయంగా కొనసాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా సాంకేతిక లేదా పరిపాలనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించి పనుల్లో జాప్యం లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారులు కూడా ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ చూపించి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు అధికారులు తరచూ గ్రామాలను సందర్శిస్తూ పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డిఓ యాదగిరి, గ్రామ సర్పంచ్,మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

# ప్రమాదాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యం : మహాదేవపూర్ పోలీస్

- ప్రమాదకర ప్రాంతాల్లో కాషనరీ బోర్డులు
- వేగ నియంత్రణకు దోహదపడేలా రహదారి భద్రతా
- మైనర్లకు వాహనాలు అప్పగిస్తే చర్యలు తప్పవు : ఎస్సై సాంబమూర్తి




**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణ భద్రతను కాపాడే లక్ష్యంతో మహాదేవ్‌పూర్ పోలీసులు కీలక చర్యలు చేపట్టారు. మహాదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బొమ్మాపూర్ పలిమెల ప్రధాన రహదారిపై ప్రమాదకర మలుపులు, గ్రామాల ప్రవేశ ప్రాంతాలు, ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రదేశాల్లో హెచ్చరిక (కాషనరీ) సూచికలు, రహదారి భద్రతా బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సూచిక బోర్డుల ఏర్పాటు ద్వారా వాహనదారులు ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించి వేగాన్ని నియంత్రించే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా మలుపుల వద్ద అప్రమత్తంగా ప్రయాణించడంతో పాటు రాత్రి వేళల్లో రిఫ్లెక్టివ్ బోర్డులు స్పష్టంగా కనిపించడం వల్ల ప్రమాదాల నివారణకు ఇవి దోహదపడనున్నాయని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా మహాదేవ్‌పూర్ ఎస్ఐ ఎం. సాంబమూర్తి మాట్లాడుతూ, వాహనదారులు అతివేగంగా ప్రయాణించకుండా ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.

**తల్లిదండ్రులు ప్రత్యేక బాధ్యత వహించాలి : ఎస్సై సాంబమూర్తి**

మైనర్ బాలబాలికలకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదని ఎస్సై ఎం. సాంబమూర్తి తల్లిదండ్రులకు సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమే కాకుండా వారి ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరిస్తే మైనర్లతో జరిగే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని మహాదేవ్‌పూర్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరు తప్పనిసరిగా భాగస్వామి కావాలి

- ఆగస్టు 3 వరకు ప్రత్యేక సమగ్ర సవరణ గడువు పొడిగింపు
- కొండనాగులలో ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కే మూలస్తంభమని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటరు నమోదును ధృవీకరించుకుని ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో తప్పనిసరిగా భాగస్వామి కావాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సూచించారు. అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని బల్మూరు మండలం కొండనాగుల గ్రామంలోని 216వ పోలింగ్ కేంద్రాన్ని గురువారం సందర్శించిన జిల్లా కలెక్టర్, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) పార్వతమ్మ నిర్వహిస్తున్న ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఓటర్ల వివరాలను ధృవీకరిస్తూ, వారి ఫోటోలను స్వయంగా తీసి ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసే నమోదు ప్రక్రియను పరిశీలించారు. డిజిటల్ విధానంలో వివరాల నమోదు, పత్రాల అప్‌లోడ్, ఫోటో ధృవీకరణ తదితర అంశాలపై బీఎల్ఓకు పలు సూచనలు చేశారు. ప్రక్రియలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ......., భారత ఎన్నికల సంఘం రూపొందించే ఓటరు జాబితా సంపూర్ణంగా, పారదర్శకంగా, తప్పులులేకుండా ఉండేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈ ప్రక్రియలో ప్రతి ఓటరు తన వ్యక్తిగత వివరాలను ధృవీకరించడంతో పాటు అవసరమైన పత్రాలను బీఎల్ఓకు అందజేయడం అత్యంత కీలకమని , ప్రతి ఇంటికి బీఎల్ఓలు వెళ్లి వివరాలను సేకరిస్తున్నందున ప్రజలు వారికి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఓటరు వివరాలు సమర్పించని వారు లేదా అవసరమైన ధృవీకరణ పత్రాలు అందించని వారి పేర్లు ఓటరు జాబితాలో నమోదు లేదా కొనసాగింపులో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని, అందువల్ల ప్రతి అర్హులైన ఓటరు బాధ్యతగా స్పందించి తమ వివరాలను సమర్పించాలని సూచించారు. ప్రజలు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ముందుగానే ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. యువత, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు సహా ప్రతి వర్గానికి చెందిన అర్హులైన ఓటర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు. గ్రామాల్లో అవగాహన కల్పించేందుకు అధికారులు, బీఎల్ఓలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ గడువును ఆగస్టు 3వ తేదీ వరకు పొడిగించినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకుని ఇంకా వివరాలు సమర్పించని వారు వెంటనే తమ బీఎల్ఓను సంప్రదించి నమోదు, ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో నమోదైన పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ, అర్హులైన ఒక్క ఓటరు కూడా ఈ ప్రక్రియకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు



# శ్రీ జగన్నాథ రథయాత్ర సందర్భంగా విద్యార్థులకు పోషకాహార అల్పాహారం పంపిణీ

**క్రైమ్ మిర్రర్ ఎల్బీనగర్,జూలై 16:** శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్, సాహెబ్‌నగర్‌లో విద్యార్థులకు పోషకాహారంతో కూడిన ఉదయం అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 800 మంది విద్యార్థులు ఆనందంగా అల్పాహారం స్వీకరించారు. సమితి అధ్యక్షులు డా. కపిల్ కుమార్ అగర్వాల్ కు విద్యార్థులు ఘనంగా చప్పట్లతో స్వాగతం పలికారు. సమితి అందించిన రుచికరమైన, పోషకాహార అల్పాహారం పట్ల వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి పదాధికారులు, సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, “మానవ సేవే మాధవ సేవ” అనే మహోన్నత భావనతో సమాజ సేవకు అంకితభావంతో పనిచేస్తున్న కృష్ణ గోపాల్ సేవా సమితి భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తుందని తెలిపారు.

# యువ సంగ్రామ సభను విజయవంతం చేయాలి



**యాదాద్రి భువనగిరి, జూలై 16క్రైమ్ మిర్రర్):** మునుగోడు నియోజకవర్గ యువజన విభాగం నాయకులు గడగొటి మధు యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో యూత్ డిక్లరేషన్ పేరుతో నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినప్పటికీ, వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, యువత సంక్షేమానికి సంబంధించిన కీలక హామీలను విస్మరించి యువత ఆశలను వమ్ము చేసిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, వాటి అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన సరూర్‌నగర్ వేదికగా “నిరుద్యోగ సంగ్రామ సభ” నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత భవిష్యత్తు, విద్యార్థుల హక్కులు, ఉద్యోగ నియామకాల వేగవంతం, పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, నోటిఫికేషన్ల విడుదల వంటి అంశాలపై ఈ సభలో ద్వారా ప్రభుత్వానికి గట్టి సందేశం ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత, విద్యార్థులు, బీఆర్ఎస్ శ్రేణులు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.నిరుద్యోగులకు,విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, ఎన్నికల సమయంలో ప్రకటించిన యూత్ డిక్లరేషన్‌లోని ప్రతి అంశాన్ని ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిర్వహిస్తున్న ఈ నిరసన సభకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తరలివచ్చి తమ హక్కుల సాధన కోసం గొంతు కలపాలని గడగొటి మధు యాదవ్ కోరారు.



# ఎంబీటీ నేత అంజద్ ఉల్లాఖాన్‌పై బీజేపీ నేతల ఫిర్యాదు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకుడు అందెల శ్రీరాములు యాదవ్‌తో పాటు భారతీయ జనతా పార్టీపై సోషల్ మీడియా వేదికగా అనుచిత, అవమానకర వ్యాఖ్యలు చేసిన ఎంబీటీ నాయకుడు అంజద్ ఉల్లా ఖాన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ నాయకులు ఆదిభట్ల ఏసీపి ప్రదీప్ కుమార్ రెడ్డి, మీర్పేట్ సిఐ శోభన్ కు బీజేపీ క్లస్టర్--1 అధ్యక్షుడు బిక్షపతి చారి, క్లస్టర్--2 అధ్యక్షుడు ముఖేష్ ముదిరాజ్ లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. బిజెపి క్లస్టర్1 అధ్యక్షుడు బిక్షపతి చారి మాట్లాడుతూ సామాజిక శాంతి, సామరస్యాన్ని దెబ్బతీసేలా వ్యక్తులు, రాజకీయ పార్టీలపై సోషల్ మీడియాలో అసభ్యకర, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని బిజెపి నాయకుల సహనాన్ని పరీక్షించవద్దని ఎంబిటి నాయకుడు అంజదుల్లా ఖాన్ ను హెచ్చరించారు. బిజెపి క్లస్టర్ 2 అధ్యక్షుడు తులసి ముఖేష్ ముదిరాజ్ మాట్లాడుతూ పాత బస్తీలో ఉంటూ మహేశ్వరం నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు పై సోషల్ మీడియా పరంగా అనుచిత వాక్యాలు చేయడం సమంజసం కాదని మా మహేశ్వర నియోజకవర్గంలో రోహింగ్యాలు, పాకిస్తాన్ ముస్లింలు అరాచకాలు సృష్టిస్తే వాటిని అడ్డుకోవడానికి బిజెపి పార్టీ కంకణం కట్టుకొని పనిచేస్తున్న బిజెపి నాయకులు పై చేసిన, సంబంధిత పోస్టులపై సమగ్ర విచారణ నిర్వహించి, చట్టపరమైన నిబంధనల ప్రకారం అంజద్ ఉల్లా ఖాన్‌పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను వారు కోరారు. సోషల్ మీడియా వేదికలను దుర్వినియోగం చేస్తూ ద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇంద్రావత్ రవి నాయక్ సిద్దల శ్రీనివాస్, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెండాల నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, ముత్తంగి కరుణానిధి, జిల్లా కార్యదర్శులు నీల రవి నాయక్, విజయలక్ష్మి ముదిరాజ్, మద్ది రాజశేఖర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు కీసర హరినాథ్ రెడ్డి, భీమ్రాజ్, గౌరీ శంకర్, రవీందర్ రెడ్డి, గాజుల మధు, ఒంటేరు నరసింహారెడ్డి, లతాశ్రీ, మల్లేశం, కాశీరామ్ యాదవ్ జగన్ ముదిరాజ్, విక్కీ సాగర్, కృష్ణ, మల్లారెడ్డి, ఉదయ్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

చిట్యాల మండలం వేలిమినేడు ప్రాథమిక కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని నల్గొండ జిల్లా కార్మిక సంఘం అధ్యక్షులు కత్తుల లింగస్వామి కోరారు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సర్వే కార్యక్రమం నిర్వహించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆరూరి శ్రీనివాస్, పంది నరేష్, సుర్కంటి మోహన్ రెడ్డి, అడేపు రమేష్, ఆరూరి ప్రణీత్, కూరాకుల బాలు, గోలి సాయికుమార్, మేడి మనోజ్ కుమార్, శ్రీకాంత్, శివకుమార్, పవన్ తదితరులు పాల్గొన్నారు

# ఆయిల్ ఫామ్ సాగుతో లక్షల ఆదాయం సాధించొచ్చు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా రైతులు అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా ఆయిల్ ఫామ్ సాగు లాభదాయకమైన పంటగా నిలుస్తోందని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అన్నారు. అచ్చంపేట మండలంలోని లింగోటం గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతు రాజశేఖర్ గౌడ్ తన 4 ఎకరాల్లో సాగు చేసిన ఆయిల్ ఫామ్ తోటను జిల్లా ఉద్యాన శాఖ, ఇతర రైతులు , ఆయిల్ ఫామ్ కంపెనీ అధికారులతో కలిసి గురువారం కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా తోటలో మొక్కల పెరుగుదల, దిగుబడి, నీటి వినియోగం, నిర్వహణ పద్ధతులు, కోత విధానాలను క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్ రైతుతో మాట్లాడి పంట సాగుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ....., లింగోటం గ్రామ రైతు రాజశేఖర్ గౌడ్ సాధించిన విజయం ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్ డిమాండ్ ఉన్న ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని, ముఖ్యంగా వరికి బదులుగా తక్కువ నీటితో అధిక ఆదాయం ఇచ్చే ఆయిల్ ఫామ్ వంటి పంటలను సాగు చేయడం ద్వారా రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులకు ఆయిల్ ఫామ్ సాగు, నిర్వహణ, ప్రభుత్వ ప్రోత్సాహకాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. విజయవంతమైన రైతుల అనుభవాలను ఇతర రైతులతో పంచుకోవడం ద్వారా ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ప్రగతిశీల రైతు రాజశేఖర్ గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. రైతు సాధించిన విజయాన్ని కొనియాడుతూ, ఇదే స్ఫూర్తితో మరింత మంది రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు అడుగులు వేయాలని కలెక్టర్ కోరారు. భారత వాతావరణ శాఖ అధికారం వెల్లడించిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లాలో ఈ సంవత్సరం వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం వంటి పరిస్థితులు ఉన్నాయని, ప్రాజెక్టుల్లో కూడా నీటి నిలువలు కేవలం త్రాగునీటి అవసరాల కోసమే ఉన్నాయని, రైతులు ఈ విషయాలను అర్థం చేసుకొని, వరికి ఇతర ప్రత్యామ్నాయ పంటలను పండించేలా ముందుకు రావాలని కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. అక్కడ వచ్చిన కొంతమంది రైతులు 30 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రాగా, కలెక్టర్ వారి అందరిని అభినందించి, అందుకు అవసరమైన చర్యలను వెంటనే తీసుకోవాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. అంతకు ముందు. రైతు రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ..., నాలుగేళ్ల క్రితం నాలుగు ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటినట్లు తెలిపారు. ఈ ఏడాది మొదటిసారిగా వాణిజ్య స్థాయిలో దిగుబడి రావడం ప్రారంభమైందని చెప్పారు. ఎకరానికి సుమారు నాలుగు టన్నుల చొప్పున మొత్తం 16 టన్నుల ఆయిల్ ఫామ్ గింజలు ఉత్పత్తి అయ్యాయని వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం ప్రతి టన్నుకు రూ.23,783 చొప్పున మొత్తం రూ.3,65,000కు పైగా ఆదాయం వచ్చినట్లు కలెక్టర్‌కు రైతు వివరించారు. పంటకు మంచి మార్కెట్ ఉండటంతో పాటు ప్రభుత్వ మద్దతు కూడా లభిస్తుండటం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతు ఈ సందర్భంగా తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో డ్రిప్ ఇరిగేషన్‌ను వినియోగిస్తున్నట్లు రాజశేఖర్ గౌడ్ చెప్పారు. ఈ పంటకు నీటి అవసరం తక్కువగా ఉండటంతో పాటు, నీటి వినియోగం కూడా సమర్థవంతంగా ఉంటుందని వివరించారు. సరైన నిర్వహణ, ఎరువుల వినియోగం, సమయానుకూల సంరక్షణతో అధిక దిగుబడులు సాధించవచ్చని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశం మాట్లాడుతూ...., ఆయిల్ ఫామ్ తోటల్లో పండిన గెలలను ఎలా గుర్తించాలి, కోతకు సరైన సమయం ఏది, ఏ విధానంలో గెలలను కోయాలి, కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి వంటి అంశాలను కలెక్టర్‌తో పాటు అక్కడికి వచ్చిన రైతులకు వివరించారు. శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే దిగుబడి మరింత పెరుగుతుందని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాన్ని అందజేస్తోందని తెలిపారు. రైతు మొక్కలు నాటిన సంవత్సరం నుంచి వరుసగా నాలుగు సంవత్సరాల పాటు ప్రతి ఎకరానికి రూ.4,200 చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ పథకం ద్వారా రైతులకు ప్రారంభ దశలో ఆర్థిక భారం తగ్గుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి వెంకటేశం, అచ్చంపేట డివిజన్ ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, నాగర్ కర్నూల్ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి జగన్, వ్యవసాయ అధికారులు, గ్రామ సర్పంచ్ వివిధ గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.



# గుండాల కాంగ్రెస్‌లో కొత్త జోష్... గ్రామ పార్టీ పగ్గాలు భాస్కర్ చేతిలోకి!

**గుండాల, జూలై 16 (క్రైమ్ మిర్రర్ ):** గుండాల గ్రామ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ మరో కీలక అడుగు వేసింది. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో నూతన గ్రామశాఖ కమిటీని ప్రకటిస్తూ కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇమ్మడి దశరథ గుప్త ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో కొడపర్తి భాస్కర్ గుండాల గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామశాఖ ఉపాధ్యక్షులుగా మేకల నాగమల్లు, ఆవుల శీను, గిట్ట అంజయ్య, నక్క శంకర్, ప్రధాన కార్యదర్శులుగా దాస సోమయ్య, అన్నెపర్తి మొగులయ్య, సహాయక కార్యదర్శులుగా కొలిపాక శీను, పొడిశెట్టి కృష్ణ, కోశాధికారిగా ఎండి అబ్బాస్ ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అన్నెపర్తి ప్రమోష్ బాధ్యతలు చేపట్టగా, ఉపాధ్యక్షుడిగా ఏలేటి మధుకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అన్నెపర్తి లక్ష్మణ్, కోశాధికారిగా పల్లపు అశోక్ ఎన్నికయ్యారు. ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా మేకల రమేష్, ఉపాధ్యక్షుడిగా పల్లెర్ల శ్రీకాంత్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్మడి దశరథ గుప్త, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో నూతన కమిటీ కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు మరియు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి వెంకన్న గౌడ్, ఉపసర్పంచ్ ఆవుల సాయి ప్రసాద్, పీఏసీఎస్ డైరెక్టర్లు అన్నెపర్తి యాదగిరి, ఏలూరి రామ్ రెడ్డి, దూదిగాని నాగరాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్, పార్టీ నాయకులు ఎండి సిరాజుద్దీన్, పల్లపు శీను, దార సైదులు, మైస రమేష్ పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
శుక్రవారం 17-07-2026

# మహిళలు ఆషాడంలో ఆనందంగా జరుపుకునే గోరింటాకు పండుగ అందం...ఆరోగ్యం...అతివలకు

**సక్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** గోరింటా పూసింది కొమ్మ లేకుండా మురిపాల అరచేత మొగ్గ తొడిగింది అన్నాడు ఓ సిని కవి. కృత్రిమ ఎరుపు కంటే ఆరోగ్యం ఇచ్చే గోరింట మిన్న ఆషాడం వచ్చింది అంటే చాలు గోరింటాకు ప్రతి ఒక్క మహిళలకు గుర్తొస్తుంది. ఆషాడ మాసం ముగిసే లోపు ఒక్కసారైనా గోరింటాకు పెట్టుకోవాలని పూర్వీకులు చెబుతారు. అందుకే ఆషాడం అంటే గోరింటాకు పండుగ అంటారు. గోరింటాకు చేతులకు పెట్టుకొని యువతులు ఎంతో మురిచిపోతూ ఉంటారు. శుభకార్యాలు పండుగలు ఆషాడ మాసంలోనే, ఔషధణాలు గోరింటాకులో ఎక్కువగా ఉంటాయి. ఇటీవల కాలంలో మహిళలందరూ ఒకేచోట చేరి మెహందీ పడుగ గాను చేసుకోవడం. కిట్టి పార్టీలో కూడా ఆషాడ మొహింది పేరిట కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహిళలు ఒకచోట గోరింటాకు పెట్టుకునేటప్పుడు మహిళలు ఎంతో సందడిగా ఉత్సాహంతో ఉంటారు. చర్మవ్యాధులు రాకుండా వర్షాకాలంలో గోరింటాకు పెట్టుకుంటే చర్మవ్యాధులు రాకుండా రక్షించుకోవచ్చు అనేది ఎప్పటి నుంచో వస్తున్న మన సంప్రదాయం ఆరోగ్య రహస్యం, ఆషాడ మాసంలో వర్షాలు ఎక్కువగా కురవడంతో పొలాలు బురదగా మరి క్రిమికీటకాలు వస్తుంటవి. మహిళల పొలాల్లో వరినాట్లు వేయడం వలన చేతులు కాళ్ళకు బురద అంటుకుంటుంది. ఈ ఆషాడ మాసంలో మైదాకు పెట్టుకుంటే చర్మ వ్యాధులు రాకుండా కాపాడుతాయని వైద్యులు పలువురు చెబుతున్నారు.

**ఆషాడ మాసం యొక్క ప్రత్యేకత**

ఆషాడ మాసంలో ఏదో ఒక రోజు గోరింటాకు పెట్టుకోవాల నేది మన పూర్వీకులు చెప్పిన సంప్రదాయం. ఆనాటి నుండి సాంప్రదాయాలు అదేవిధంగా నేటి వరకు కొనసాగుతున్నాయి. గోళ్ళకు రంగును ఇచ్చే గోరింటాకు సఖరంజని అనే పేరు కూడా ఉంది. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నేటి ఆధునిక కాలంలో గోరింటాకు పేరుతో రకరకాల కోన్లూ పేస్టులు మహిళలకు అందుబాటులోకి వచ్చాయి. అయితే ఆ కోన్లు పేస్టులు రంగును అందాన్ని ఇస్తాయి తప్ప వాటిలో ఎలాంటి ఔషధ గుణాలు ఉండవు.

**గోరింటాకు ప్రయోజనాలు**

మైదాకు వేళ్లకు పెట్టుకోవడం, గోళ్ళు పెలుసు బారిపోకుండా కాపాడుతుంది. ఆకులే కాకుండా పూలు, వేర్లు, బెరడు విత్తనాలు కూడా ఔషధ యుక్తాలే. వీటితో శరీరంలోని ఎలర్జీను దూరం చేసుకోవచ్చు. బోధకాలు వ్యాధి ఎలాంటి దరిచేరదు. నెలకు ఒకసారి గోరింటాకు ముద్దను తలకు ప్యాక్ చేసుకుంటే జుట్టు బలపడి రాలదుంటాకు ఉంటుంది. గోరింటాకు పొడి కాచిన నూనె వాడడం చిట్కా వైద్యంలో ఒకటి. గోరింటాకు ముఖ్యంగా ఒంట్లో వేడిని తగ్గిస్తుంది.

**గోరింటాకు తయారు చేసే విధానం**

మైదాకులో చింతపండు వేసి మధ్యలో కొద్దిగా మజ్జిగా వేసి రోట్లో రుబ్బాలి. మిక్సీలోన నాణ్యమైన గోరింటాకు ఇత్తలూ ఆకులు పొడిని వేడి నీళ్ళలో కలిపి రాత్రంతా నానబెడితే మంచి రంగులోకి మారుతుంది. మెహందీకు కాపా పొడిని కలిపి రాత్రంతా నానబెట్టాలి. తర్వాత రోజు పెట్టుకోవాలి దీంతో కాపీ బ్రౌన్ కలర్లో పండుతుంది. నెంబర్ వసంతంలో పంచదార తయారు చేసుకోవాలి. పెన్నాకు కాపీ పొడిని కలిపి రాత్రంతా నానబెట్టాలి తర్వాత రోజు పెట్టుకోవాలి

**సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక: డాక్టర్ సాయి సింధు**

ఆషాడ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం అనేది సంస్కృతి సాంప్రదాయంగా వచ్చే ఆనవాయితీ, వర్షాకాలం వస్తే ఆరోగ్య బారిన పడకుండా గోరింటాకు శరీరానికి వెచ్చద నాన్ని ఇస్తుంది. ఎలాంటి వ్యాధులు రాకుండా కాపాడుతుందని సాన్స్ స్కిన్ హాస్పిటల్ డాక్టర్ సాయి సింధు తెలిపారు.

**చిన్ననాటి నుండి వస్తున్న ఆచారం: రాజశ్రీ**

ఆషాడ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం అనేది చిన్ననాటి నుండి ఒక ఆనవాయితీ చిన్నతనం నుండి గోరింటాకు పెట్టుకుంటున్నాను. గోరింటాకును పోసి రోట్లో వేచి దంచి పాడపాడుతూ ఒకే చోటకు చేరి గోరింటాకును పెట్టుకునే వాళ్ళం అని ఆర్ఆర్ ప్రొఫెషనల్ మేకప్ స్టూడియో యజమానురాలు రాజశ్రీ తెలిపారు.

**గాజులు ఇచ్చి పుచ్చుకుంటాం: రాజేశ్వరి**

ఆషాడం వచ్చింది అంటే గాజులు ఇచ్చిపుచ్చు కుంటాం. ఆషాడం వచ్చిందంటే ముందుగా గుర్తిచ్చేది గోరింటాకు. అందరం ఒకేచోట చేరి గోరింటాకు పెట్టుకోవడంతో గాజులు ఇచ్చిపు చ్చుకుంటాం. అమ్మవారికి పూజలు నిర్వహించి గోరింటాకు పెట్టుకోవడం ఎంతో ఆనందంగా ఉంటుందని గృహిణి రాజేశ్వరి తెలిపారు.

**అనాదిగా వస్తున్న ఆచారం: ప్రిన్సిపాల్ శోభారాణి**

గోరింటాకులో "మంచి ఔషధ గుణాలు ఉన్నాయి. గోరింటాకు పెట్టుకోవడం అనేది అనాదిగా వస్తున్న ఆచారం. సాంప్రదాయమే కాకుండా వాతావరణంలో వచ్చే మార్పుల వలన శరీరంలో వచ్చే మార్పులను తొలగించే మంచి ఔషధం గోరింటాకు ఉంది. అందుకే ఆషాడంలో తప్పకుండా గోరింటాకు పెట్టుకుంటాం అని టీఎస్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శోభారాణి అన్నారు.

# వర్షం కురువాలని గ్రామ దేవతలకు నీటిని సమర్పించి బ్రతుకమ్మ ఆడుతున్న మహిళలు

**తిమ్మాపురం గ్రామంలో వానదేవుని కోసం పూజలు చేసిన మహిళలు**

**ఆత్మకూరు(ఎం),జూలై16/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో గురువారం రోజు మహిళలు వర్షం కురువాలని గ్రామంలో గల గ్రామ దేవతలకు పూజలు చేసి నీటిని సమర్పించినారు. అనంతరం మహిళలు వానలు కురువాలని బతుకమ్మ ఆడినారు. వానమ్మ వానమ్మ ఒక్క సారి వచ్చిపోరాదే వానమ్మ వానమ్మ పంటలు సాగు లేక వానమ్మ వానమ్మ భూములు భీడువారిపాయే వానమ్మ వానమ్మ ఒక్క సారి వచ్చిపోరాదే వానమ్మ వానమ్మ అంటూ మహిళలు పాటలు పాడుతూ చప్పట్లు కొడుతూ బతుకమ్మ ఆడటం జరిగింది. వర్షాలు కురిస్తే భూమిపైన జీవించే సకల జీవరాసులు బ్రతుకుదేరువును చూపించినట్లు అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కందడి అనసూర్య,కొమిరెల్లి భారతమ్మ, నోముల భారతమ్మ, తోల్పునూరి భారతమ్మ,తుమ్మల పద్మ, తుమ్మల రాణి, కౌకుంట్ల సంధ్య, కౌకుంట్ల కవిత, తుమ్మల ప్రమీల, తుమ్మల స్వరూప,తుమ్మల శంకరమ్మ, నోముల రూప, బొంత కమలమ్మ, బొంత పూలమ్మ, బొంత రోహిణి, బొంత పద్మ,నాగం లలిత, నాగం కల్పన,నాగం అలివేల, తటకూరి సిద్ధమ్మ, తోటకూరి పుష్పమ్మ,తోల్పునూరి మంగమ్మ,తోటకూరి జయమ్మ తదితర గ్రామ మహిళలు పాల్గొన్నారు.





# శంకర్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై సమీక్ష సమావేశం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్‌పల్లి పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం సాయంత్రం 5 గంటలకు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై బూత్ లెవల్ అధికారులతో బి ఎల్ వో లుసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఏ. యోగేష్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని బి ఎల్ వో లకు సూచించారు. ఇంటింటి సర్వేలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి అర్హ ఓటరును నమోదు చేసి, పెండింగ్‌లో ఉన్న ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ కుమార్, పట్టణంలోని అన్ని బి ఎల్ వో లు పాల్గొన్నారు. అలాగే రేపు (17-07-2026) ఉదయం 11 గంటలకు శంకర్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. శంకర్‌పల్లి పట్టణ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా సమావేశానికి హాజరై సహకరించాలని కోరారు.

# పదేళ్ల కష్టానికి పార్టీ గుర్తింపు.. గుండాల కాంగ్రెస్ పగ్గాలు కొడపర్తి భాస్కర్ చేతికి!

**గుండాల, జూలై 16(క్రైమ్ మిర్రర్):** అధికారంలో ఉన్నప్పుడు కాదు.. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన కార్యకర్తలే అసలైన సైనికులని మరోసారి నిరూపిస్తూ గుండాల గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్ష పదవి కొడపర్తి భాస్కర్‌ను వరించింది. గత పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరంగా ఉన్నప్పటికీ, పార్టీ జెండాను భుజాన మోసుకుంటూ గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించిన కొడపర్తి భాస్కర్‌కు పార్టీ నాయకత్వం కీలక బాధ్యతలు అప్పగించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా కొడపర్తి భాస్కర్ మాట్లాడుతూ, "పార్టీ అధికారంలో ఉందా లేదా అనే విషయాన్ని ఎప్పుడూ చూడలేదు. కాంగ్రెస్ సిద్ధాంతాలను నమ్మి పార్టీ కోసం నిరంతరం పనిచేశాను. మన ఎమ్మెల్యేను గెలిపించుకుని పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో కార్యకర్తలతో కలిసి కష్టపడ్డాం. పార్టీ ఇచ్చిన బాధ్యతలను గౌరవిస్తూ పార్టీ ఆదేశాలు, నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తాను" అని స్పష్టం చేశారు. "గ్రామంలోని ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతాను. వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తాను. గుండాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే నా లక్ష్యం" అని ఆయన పేర్కొన్నారు. కష్టకాలంలో పార్టీని నమ్ముకుని నిలిచిన నాయకుడికి పార్టీ సముచిత గుర్తింపు ఇచ్చిందని కాంగ్రెస్ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. గుండాల గ్రామ రాజకీయాల్లో కొడపర్తి భాస్కర్ నాయకత్వం కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# తిమ్మాపురం గ్రామంలో ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్డు

**ఆత్మకూరు(ఎం),జూలై16/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామం గురువారం రోజు ఉపాధి హామీ నిధులు 5 లక్షలతో గ్రామంలోని వీధుల్లో సిసి రోడ్డు పోయించిన సర్పంచ్ కోసన లక్ష్మి కిష్టయ్య యాదవ్.వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నమని అన్నారు. పలు అభివృద్ధి పనుల కోసం నిధులను మంజూరు చేయాలని కోరినామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బట్టు మహేశ్, మాజీ సర్పంచ్ కోసన కిష్టయ్య, వార్డుమెంబర్లు తుమ్మల మహేందర్ రెడ్డి,కోసిన మమత,నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# '95-95-95' లక్ష్య సాధనకు హెచ్ఐవీ స్క్రీనింగ్ ముమ్మరం

**జిల్లాలో మరో 436 హెచ్ఐవీ కేసుల గుర్తింపే లక్ష్యం**

**2,064 మంది బాధితులకు ఉచిత ఏఆర్టీ చికిత్స: డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్**

**మంచిర్యాల జూలై 16 (క్రైమ్ మిర్రర్):** జిల్లాలో హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలను మరింత విస్తృతంగా నిర్వహించి, అంతర్జాతీయంగా నిర్దేశించిన '95-95-95' లక్ష్యాలను సాధించేందుకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం (ఐడీఓసీ)లో నిర్వహించిన 'దిశా'మాస సమీక్ష సమావేశంలో హెచ్ఐవీ నియంత్రణ కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.ప్రస్తుతం జిల్లాలో 2,064 మంది హెచ్ఐవీ బాధితులు యాంటీ రెట్రోవైరల్ థెరపీ తెరపి తెర ద్వారా ఉచిత చికిత్స పొందుతున్నారని డీఎంహెచ్ఓ తెలిపారు. నమోదైన బాధితుల్లో 98 శాతం మందికి వైరల్లోడ్ పరీక్షలు పూర్తయ్యాయని చెప్పారు. అంతర్జాతీయంగా నిర్దేశించిన తొలి '95' లక్ష్యాన్ని చేరుకోవడానికి జిల్లాలో ఇంకా 436 కొత్త హెచ్ఐవీ పాజిటివ్ కేసులను గుర్తించాల్సి ఉందని వెల్లడించారు. ఇందుకోసం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించి, అధిక ప్రమాద వర్గాలకు పరీక్షలను మరింత చేరువ చేయాలని అధికారులకు సూచించారు.హెచ్ఐవీ, సిఫిలిస్ పరీక్షలు, అవసరమైన మందులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ఐసీటీసీ (గది నెం.50), డీఎస్ఆర్సీ (గది నెం.48), లక్సెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రిలోని గది నెం.5లో ఈ సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్సతో ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని, ప్రజలు అపోహలు, సంకోచాలకు తావివ్వకుండా స్వచ్ఛందంగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం జాతీయ ఎయిడ్స్ హెల్ప్లైన్ 1097ను సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎయిడ్స్ అండ్ లెప్రసీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్, దిశా క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ ఎ. నీలిమ, డెప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, సీఎస్ఓ ఆర్. రాజేష్, ఐసీటీసీ కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అవుట్రీచ్ వర్కర్లు పాల్గొన్నారు.



# ఎల్లలులేని సేవకు అరుదైన పురస్కారం

**-పులిపాటికి ఎక్సెలెన్స్ ఇన్ సోషల్ సర్వీస్ అవార్డు**

**-స్వయంగా బహుకరించిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు**

**-కరోనా కష్ట కాలంలో ప్రాణాలకు తెగించి చేసిన సేవకు ప్రతిఫలం**



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం :** ఎల్లలు లేని సేవకు అరుదైన పురస్కారం లభించింది.స్వార్థ మెరుగని నిజాయితీకి మరో బహుమానం దక్కింది. తన మన బేధం లేకుండా ఆపద సమయంలో అందరినీ అక్కున చేర్చుకునే నిస్వార్థమూర్తి డాక్టర్ పులిపాటి ప్రసాద్ కు "ఎక్సెలెన్స్ ఇన్ సోషల్ సర్వీస్ అవార్డు" లభించింది. ఈ పురస్కారాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పులిపాటికి స్వయంగా బహుకరించడం విశేషం. కరోనా కష్ట కాలంలో విష పరిస్థితులను సైతం అధిగమించి మానవాళికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం దక్కింది. సాటి మనిషిని సమీపించలేని దుస్థితిలోనూ పులిపాటి బడుగు బలహీన వర్గాలతో పాటు వివిధ సేవా రంగాల ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించారు. లక్షల ఖర్చును వెచ్చించి ఉదారత చాటారు. అలాగే వైద్య రంగంలోని మెడికల్ పారా మెడికల్ విధ్యనభ్యసించిన సుమారు మూడు వేల మంది విద్యార్థులను వారియర్స్ గా తయారు చేసి కరోనా పాజిటివ్ బాధితులకు ప్రత్యక్ష సేవలు అందించడంలో డాక్టర్ పులిపాటి చొరవ చూపారు. ఆ కష్ట సమయంలో ఎంతో సాహసంతో నిస్వార్థ చింతనతో డాక్టర్ పులిపాటి ప్రసాద్ అందించిన సేవలకు తాజాగా శిల్ప కళా ఆర్ట్స్ ఇంటర్నేషనల్ అకాడమీ వారు "ఎక్సెలెన్స్ ఇన్ సోషల్ సర్వీస్" అవార్డును ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ పురస్కారానికి ఎంపికైన ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లోని తొమ్మిది మంది ప్రముఖుల్లో డాక్టర్ పులిపాటి ఒకరు కావడం విశేషం.

**బాబుతో దశాబ్దాల సాన్నిహిత్యం**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో ఖమ్మంలోని పులిపాటి విద్యా సంస్థల అధినేత డాక్టర్ పులిపాటి ప్రసాద్ కు మూడు దశాబ్దాల అనుబంధం ఉంది. విద్యార్థి దశలో టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావుతో అనుబంధం ఏర్పడింది. గండిపేటలో కార్యాలయ కార్యదర్శిగా ఎన్టీఆర్ తో దగ్గరి సాన్నిహిత్యాన్ని పొందగలిగారు. అనంతరం తన పదహారవ ఏట తెలుగుదేశం పార్టీ రాష్ట్ర విద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడిగా పని చేస్తూ చంద్రబాబు తలలో నాలుకలా మెలిగారు. అలాంటి చంద్రబాబు చేతుల మీదుగా పులిపాటి ఈ ప్రత్యేక అవార్డును అందుకోవడం విశేషం. విద్యా సంస్థల అధినేతగా రాజకీయ నేతగా మరింత ఎత్తుకు ఎదగాలని ఈ సందర్భంగా పులిపాటిని సీఎం చంద్రబాబు నాయుడు ఆశీర్వదించడం శుభ పరిణామం. అలాగే దేశ రాజకీయాల్లో కీలక నేత లెజెండరీ లీడర్ డైనమిక్ ఫిగర్ చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఎక్సెలెన్స్ ఇన్ సోషల్ సర్వీస్ అవార్డు ను అందుకోవడం తన పూర్వ జన్మ సుకృతమని పులిపాటి వ్యాఖ్యానించారు.

**సేవా నిరతికి పురస్కారాలెన్నో**

సేవే శ్వాసగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన పులిపాటికి రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ న్యూస్ ఛానల్ జీ తెలుగు అచీవర్స్ అవార్డును బహుకరించింది. హైద్రాబాద్ లోని జలవిహార్ కన్వెన్షన్ హాల్ లో భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి పులిపాటికి జీ తెలుగు అచీవర్స్ అవార్డు"ను బహుకరించారు. కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికించిన సమయంలో డాక్టర్ పులిపాటి ప్రసాద్ తెగువ చూపి ప్రజలకు ఆపన్న హస్తం అందించారు. జిల్లా కోర్టులో న్యాయవాదులతో పాటు వందలాది మంది నిరుపేద ప్రజానీకానికి 10 లక్షలను వెచ్చించి నిత్యావసర వస్తువులు మందులను పంపిణీ చేశారు. అలాగే తమ నర్సింగ్ పారా మెడికల్ కళాశాలల్లో చదువుతున్న 72 మంది నిరుపేద పిల్లలకు వారి ఆర్థిక స్థితిని బట్టి 13 లక్షల మేర ఫీజులను తగ్గించడం మినహాయించడం ద్వారా తల్లిదండ్రుల మన్ననలు పొందారు.రాజకీయ అరంగేట్రం చేసిన తొలినాళ్లలో తెలుగుదేశం పార్టీలో ఎంతో కీలకంగా వ్యవహరిస్తున్న పులిపాటికి కాంగ్రెస్ సర్కారు పదవి కట్టబెట్టడం సాధారణ విషయమేమీ కాదు.కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగిన కాలంలో రాష్ట్ర ప్రజల విజ్ఞప్తుల మేరకు మద్యపాన నిషేధాన్ని అమలులోకి తేవాల్సి వచ్చింది. ఇలాంటి గురుతర బాధ్యతను మోసేందుకు వావిలాల గోపాలకృష్ణయ్యను రాష్ట్ర మద్యపాన నిషేధ కమిటీకి చైర్మన్ గా సర్కారు నియమించింది.రామమూర్తిని రాష్ట్ర కన్వీనర్ గా ఎంపిక చేయగా ఖమ్మం జిల్లాలో ఈ గురుతర బాధ్యతను మోసే అవకాశం నాడు తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా ఉన్న పులిపాటి ప్రసాద్ కు దక్కింది. మద్యపాన నిషేధ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్ గా వ్యవహరించగా పులిపాటి కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టడం నాటి రాజకీయాల్లో సంచలనంగా మారింది.నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలో వినియోగదారుల భద్రతా మండలి రాష్ట్ర డైరెక్టర్గా పని చేసి అత్యుత్తమ ఫలితాలను సాధించిన ఘనత పులిపాటికి దక్కింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి హోదాలో ఉన్న ఎన్టీఆర్ ఈ భద్రతా మండలికి చైర్మన్ గా వ్యవహరించగా నూనూగు మీసాల ప్రాయంలో పులిపాటి డైరెక్టర్ గా వ్యవహరించారు. శాసనసభ స్పీకర్ గా పని చేస్తున్న శ్రీపాదరావు యనమల రామకృష్ణుడుని జిల్లాకు రప్పించి వారి ద్వారా వినియోగదారుల సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించి ప్రతిపక్షాలను సైతం ముక్కున వేలేసునేలా చేసిన ఘనత పులిపాటి సొంతం. అప్పటి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జిల్లా జడ్జిలను ఈ మహోన్నత కార్యంలో భాగస్వాములను చేసి ప్రజల్లో వస్తు కొనుగోళ్లు వినియోగం పట్ల అవగాహన కార్యక్రమాలను ఉవ్వెత్తున నిర్వహించారు. జన జాగృతి పేరిట ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కోసం పులిపాటి చేసిన కృషికి అద్భుతమైన అపారమైన గుర్తింపు లభించింది. పులిపాటి ప్రసాద్ చైర్మన్ గా వనజీవి రామయ్య కన్వీనర్ గా జన జాగృతి పరిరక్షణ కమిటీని నియమించగా నాడు జిల్లాలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ప్రకృతి ప్రేమికుడు పద్మశ్రీ వనజీవి రామయ్యతో మూడు దశాబ్దాల కిందటే కలిసి పని చేయడం ఆయన మరిచిపోలేని ఘట్టం. నాడు వనజీవితో కలిసి జిల్లా నలు మూలల్లో ఐదు లక్షల మొక్కలు నాటిన ఘనతకు గుర్తింపుగా పర్యావరణ పరిరక్షణ విశిష్ట సేవా అవార్డు ని నాటి ప్రభుత్వం పులిపాటికి బహుకరించించింది. రాష్ట్ర గవర్నర్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ అఫీషియల్ అవార్డును అందుకోవడం చరిత్రాత్మకం.పులిపాటి టిడిపిలో ఉన్నప్పటికీ ఆయన విద్యా సేవలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం నాడు గొప్ప పురస్కారంతో గౌరవించడం విశేషం.జిల్లా కలెక్టర్ గా నాడు పని చేసిన శశిభూషణ్ కుమార్ చేతుల మీదుగా 2009లో రిపబ్లిక్ డే రోజున ఉత్తమ ఎడ్యుకేషనలిస్ట్ అవార్డును పులిపాటి అందుకున్నారు. అలాగే 2019లో నాటి గవర్నర్ తమిళసై చేతుల మీదుగా హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో మహాత్మా గాంధీ నేషనల్ అవార్డు ను ప్రసాద్ దక్కించుకున్నారు ఆవేదికపై బిజెపి ఎంపీ బంగారు లక్ష్మణ్ ఎమ్మెల్సీ రామచంద్రరావు కూడా ఉన్నారు 2006 సెప్టెంబర్లో నాటి కాంగ్రెస్ డైనమిక్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలోనే ఉత్తమ విద్యా సంస్థల అవార్డు ను పులిపాటికి బహుకరించడం సంచలనం రేపింది.

# వైటిడి పాలకమండలి సభ్యురాలు పోచబోయిన ఈశ్వరమ్మకు సన్మానం



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలుగా నియమితులైన పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ ని అఖిల భారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పాలకవర్గంలో ధర్మకర్తగా నియమితులైన సందర్భంలో వారిని శాలువాలతో యాదవ గొల్ల రూమాల్ తో సన్మానించి శ్రీకృష్ణ భగవాన్ జ్ఞాపికను అందజేసి అభినందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా యాదవ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రఖ్యాతిగాంచిన యాదగిరిగుట్ట దేవస్థానం పాలకవర్గంలో ఈశ్వరమ్మ యాదవ్ కి అవకాశం కల్పించడం యాదవ జాతికి ఎంతో గర్వకారణమని అలాగే ఇటీవల సుదీర్ఘరాజకీయ అనుభవం, పెద్ద వయస్సులో ఉన్న మహిళా అని గ్రహించకుండా ఈశ్వరమ్మ యాదవ్ పై తప్పుడు వాఖ్యలు చేసి, యాదవ కులంను దూషించిన వ్యక్తులను ఎండగట్టి ఈశ్వరమ్మకి, వారి కుటుంసభ్యులకు సంఘిభావం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు మేకల కృష్ణ యాదవ్, రావిర్యాల గ్రామ మాజీ సర్పంచ్ జల్లెల లక్ష్మయ్య యాదవ్, జిల్లెలగూడ గ్రామ మాజీ ఎంపీటీసీ ఎనుగుల అనిత అనిల్ యాదవ్, యాదవ నాయకుడు పెద్దలు పోచబోయిన కృష్ణ యాదవ్, యాదవ యువ నాయకుడు పోచబోయిన సురేష్ యాదవ్ మరియు జిల్లెల గూడ, మీర్ పేట్ యాదవ నాయకులు పెద్దలు జెనిగే జంగయ్య యాదవ్, దేవనమోని శ్రీనివాస్ యాదవ్, అబ్బనమోని గోపియాదవ్, వట్టి శ్రీశైలం యాదవ్, కాసుల సుధాకర్ యాదవ్, ఎనుగుల శివ యాదవ్, తుమ్మల శివ యాదవ్ పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలు, బూత్ లెవల్ ఏజెంట్లు, ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పని చేయాలి

**జిల్లాలో 65.33 శాతం పురోగతి**

**ఇప్పటివరకు 4.77 లక్షల మంది ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పూర్తి**

**ఆగస్టు 3 నాటికి ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ 100 శాతం పూర్తి చేయాలి**

**-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్): (ఎస్ఐఆర్--2026) కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా విజయవంతంగా పూర్తి చేయడానికి రాజకీయ పార్టీల సహకారం ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా భారత ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... జిల్లాలో ఓటర్ల జాబితా ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పారదర్శకంగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా కొనసాగుతోందన్నారు. ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఎన్నికల యంత్రాంగం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేస్తోందని తెలిపారు. జిల్లాలో మొత్తం 7,31,632 మంది ఓటర్లు నమోదై ఉండగా, ఇప్పటివరకు 4,77,958 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజేషన్ చేసినట్లు, మొత్తం ఓటర్లలో 65.33 శాతం పూర్తయినట్లేనని వెల్లడించారు. మిగిలిన ఓటర్ల వివరాలను కూడా నిర్ణీత గడువులోగా నమోదు చేయడానికి అన్ని చర్యలు చేపడుతున్నామని, భారత ఎన్నికల సంఘం డిజిటలైజేషన్ ప్రక్రియకు గతంలో నిర్ణయించిన గడువును పొడిగిస్తూ ఆగస్టు 3వ తేదీ వరకు అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లాలోని ప్రతి ఓటరు వివరాలు డిజిటల్ రూపంలో నమోదు అయ్యేలా అన్ని రాజకీయ పార్టీలు తమ బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) ద్వారా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన సవరించిన షెడ్యూల్‌ను వివరించిన కలెక్టర్, ఆగస్టు 3వ తేదీన పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ చేపడతామని తెలిపారు. అనంతరం ఆగస్టు 10వ తేదీన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు చెప్పారు. డ్రాఫ్ట్ జాబితా విడుదల అనంతరం ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 9 వరకు ఓటర్ల నుంచి అభ్యంతరాలు, దరఖాస్తులు, సవరణల కోసం వినతులు స్వీకరిస్తామని తెలిపారు. ఈ కాలంలో కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణలు, చిరునామా మార్పులు, తొలగింపులు వంటి అంశాలపై ప్రజలు తమ అభ్యర్థనలు సమర్పించవచ్చని వివరించారు. అలాగే ఆగస్టు 10 నుంచి అక్టోబర్ 8 వరకు ఓటర్లు సమర్పించిన అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిశీలించి, ఆన్‌లైన్‌లో నమోదైన వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నట్లయితే సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి విచారణ చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఇఅన్ని అభ్యంతరాల పరిష్కారం అనంతరం అక్టోబర్ 12వ తేదీన తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. తుది జాబితా పూర్తిస్థాయిలో పారదర్శకంగా, తప్పులు లేకుండా ఉండేలా ఎన్నికల యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని అన్నారు. జిల్లాలోని ప్రతి అర్హత కలిగిన ఓటరు వివరాలు సరైన విధంగా నమోదై ఉండేలా రాజకీయ పార్టీలు, బూత్ లెవల్ ఏజెంట్లు, ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఆగస్టు 3వ తేదీ నాటికి జిల్లాలో 100 కృషి శాతం ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పూర్తి చేయడం లక్ష్యంగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అరుణ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవి కుమార్, డిటి కల్పన,గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు రాజేందర్, బాలకృష్ణ, ఎండి హుస్సేన్, డేవిడ్ రాజ్, ఏ విష్ణు, శ్రీ నారసింహ, పెద్దిరాల రమేష్, పి నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# అంతిమ మజిలీకి దూరమవుతున్న ఆ నలుగురు

ఆత్మకూరు(ఎం),జూలై16/క్రైమ్ మిర్రర్: ఒకప్పుడు ఒక ఇంట్లో ఎవరైనా చనిపోతే అది ఆ ఒక్క కుటుంబ దుఃఖం కాదు.. ఆ ప్రాంతమంతా కన్నీరు పెట్టుకునేది. ఇంట్లోకి ముందు పాడే సిద్ధమవుతుంటే భుజం ఇచ్చేందుకు ఎన్నో చేతులు ముందుకు వచ్చేవి. 'చావుకు నలుగురు' అనేది ఊరికే కాదు. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా కనిపించేది. చివరి యాత్రలో ముందుకు నడిచే ఆ నలుగురు కన్నీటి మధ్యన ఆ కుటుంబం ఒంటరిగా లేదన్న ఓదార్పు నిచ్చేది. కానీ ప్రస్తుత కాలంలో అరకొర మజిలీలో మానవీయత లేని దృశ్యాలు కనిపిస్తున్నాయి. సాంకేతికత పెరిగింది.సంబంధాలు తగ్గాయి. ఫోన్ లో సంతాపం చెప్పి సరిపెడుతున్నారు. శ్మశానానికి వెళ్లే సమయం లేదనే కారణాలు చెప్తున్నారు. చావుకు తోడుండే ఆ నలుగురు ఐకమత్యానికి నిదర్శనం. ఆ చివరి నడకలో కనిపించే మనుష్యత్వం అలాంటి మాటలకూ లండన్ దైన్యం. మసకబారుతున్న మానవ సంబంధాలు నేటి సమాజంలో కాలం చెల్లిన వారి పాడె మోసే నలుగురు కూడా దొరకని పరిస్థితులు కొన్ని చోట్ల కనిపించడం మానవ సంబంధాల బలహీనతకు అద్దం పడుతుంది. ఒకప్పుడు పాడె భుజాన వేసుకోవడం అంటే ఆ మనిషి పట్ల మనం చూపించే చివరి బాధ్యత అన్న భావన ఉండేది. ఎండైనా, వానైనా, బురదైనా కిలో మీటర్ల దూరం మృతుడి చివరి ప్రయాణంలో ముందు ఉండేవారు. దాన్ని బాధ్యతగా మాత్రమే కాకుండా చనిపోయిన వారు బతికిన జీవితానికి ఇచ్చే గౌరవంగా భావించేవారు. కానీ నేటి సమాజంలో కొన్నిచోట్ల కనిపిస్తున్న దృశ్యాలు మనస్సును కలచివేస్తున్నాయి. మృతదేహాలను మోసేందుకు భుజాలు లేక వాహనాలపై తీసుకెళ్లాల్సి రావడం బాధాకరంగా కనిపిస్తోంది. ఆఖరి దారిలో ఒంటరి అడుగులు ఒక మనిషి చివరి ప్రయాణంలో కూడా నడిచే అడుగులు తగ్గిపోతున్నాయి. ఒకప్పుడు మృతదేహం ముందు చివరి గౌరవంగా డప్పులు కొట్టేవారు నడిచేవారు. శవంపై పూలు జల్లుతూ బంధుత్వాన్ని గుర్తుచేసే ఆచారాలు పాటించేవారు. కానీ ఇప్పుడు వైకుంఠ రథాలలో మృతుల కుటుంబ సభ్యులు, సొంత వాహనాల్లో వారి బంధువులు శ్మశాన వాటికకు వెళ్తున్నారు. ముఖ్యంగా తల కొరివి పెట్టే వారితో సహ డప్పులు కొట్టేవారు సైతం వైకుంఠ రథంలోనే వెళ్లే దుర్భరమైన దృశ్యాలను చూసే పరిస్థితులు నెలకొంటున్నాయి. వాహనంలో కూర్చున్న వాళ్ళలో ఎంత బాధ ఉన్నా మనిషి మనిషికి ఇంత దూరమవుతున్నాడా అన్న ప్రశ్న మొలకెత్తుతోంది. జీవితమంతా మనుషుల మధ్య గడిపిన వ్యక్తి చివరి ప్రయాణంలో మాత్రం కొద్దిమందితోనే సాగిపోవడం వెనుక అనేక కారణాలు ఉన్నాయి. వలసలు, ఉపాధి కోసం దూర ప్రాంతాలకు వెళ్లడం, చిన్న కుటుంబాల జీవనం, పనుల ఒత్తిడి, మారుతున్న జీవనశైలి ఇవన్నీ కారణాలే కావచ్చు. కానీ కారణాలు ఎన్ని ఉన్నా బాధలో ఉన్న కుటుంబానికి భుజం ఇవ్వడం, మృతుడి చివరి యాత్రలో నడవడం అనే మానవీయత తగ్గిపోవడం మాత్రం సమాజం ఆలోచించాల్సిన అంశమే. ఒకప్పుడు ఊరిలో ఎవరైనా చనిపోయినా 'ఎవరి ఇంటివాడు?' అని కాదు. 'మన ఊరివాడు' అనే భావన ఉండేది. ఇప్పుడు 'మన పని', 'మన సమయం', 'మన ప్రయాణం' అనే పరిమితుల్లో బంధాలు కూడా ఇరుక్కుపోయి మానవ సంబంధాలు మసకబారుతున్నాయి అన్న ఆవేదన కలుగుతోంది.